## హేమావతి సిద్దేశ్వర స్వామికి పూజలు నిర్వహించిన అఖండ టీం సభ్యులు

**అమరాపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త**



అఖండ టీం సభ్యుల దృశ్యం

మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు సోమవారం నందమూరి టీం సభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుని, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని, సినీ హీరో సాయికుమార్‌ని ఎన్.బి.కె హెల్పింగ్ హాండ్స్ రాష్ట్ర అధ్యక్షులు అనంతపురం జగన్, నందమూరి అభిమాన సంఘం తాలూకా అధ్యక్షులు కోట్ల రంగే గౌడ, నందమూరి బాలకృష్ణ అభిమానులు మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయానికివెళ్లి నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2తాండవం విజయం సాధించాలని, అఖండ 2తాండవం సినిమాలో లో ఉపయోగించిన త్రిశూలంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె ఫ్యాన్స్ తాలూకా అధ్యక్షులు కోట్లరంగేగౌడు ,ఎన్.బి.కె తాలూకా కార్యదర్శి మంజు తారక్, బాలయ్య అభిమానులు మురళి బాబు నంజుండ లోకేష్ శివ శరత్ కుమార్ నవీన్ చౌదరి సాయి కుమార్ కర్ణాటక రాష్ట్రం బాలయ్య అభిమానులు పరిటాల వెంకటేష్ రవీంద్ర ప్రవీణ్ మురళి పాల్గొన్నారు

## ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాలకు పట్టుచీరల వ్యాపారి విరాళం

**ధర్మవరంటౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌కు విరాళం అందజేస్తున్న పట్టుచీరల వ్యాపారి

పట్టణంలోని ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాలలో ఎంఎల్ విభాగంకోసం పట్టణానికి చెందిన పట్టుచీరల వ్యాపారి దాసరి హరి విరాళం అందజేశారు. ఈ మేరకు పట్టుచీరల వ్యాపారి దాసరి హరి కళాశాల ప్రిన్సిపల్ వనితావాణికి రూ.15వేలు విరాళంగా అందజేశారు. ఈ మొత్తం తో ల్యాబ్ పరికరాల కోసం దాత విరాళం అందజేసినట్టు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పెద్దన్న, ప్రభాకర్, మల్లికార్జున, సునీత, కళాశాల అభివృద్ధికమిటీ చైర్మన్ బండివేణుగోపాల్ దాతకు కృతజ్ఞతలు తెలిపారు.

## దాతల సహకారంతో మావటూరు ఉన్నత పాఠశాలకు యూ.టి.ఎఫ్ ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ పంపిణీ

**పెనుకొండ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**



దాతలు సహకారంతో ఎస్ ఎస్ సి మోడల్ పేపర్స్ పంపిణీ చేస్తున్న యుటిఎఫ్

దాతల సహకారం తో మావుటూరు ఉన్నత పాఠశాలకు యుటిఎఫ్ ఎస్ఎస్సి మోడల్ పేపర్స్ ను సోమవారం పంపిణీ చేశారు. రాజేశ్వరి కాలనీలో పనిచేసే ఉపాధ్యాయురాలు భువనేశ్వరిసౌజన్యంతో పదవతరగతి మోడల్‌పేపర్ల అందజేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల విద్యాశాఖాధికారి సుధాకర్, పాఠశాలప్రధానోపాధ్యాయుడు నాగేంద్రప్రసాద్ ,యుటిఎఫ్ నాయకులు నబీ, రవీంద్ర నాథ్, ఉపేంద్ర, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు యూ టి ఎఫ్ మోడల్ పేపర్లను ప్రతి ఒక్క విద్యార్థికి ఉచితంగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూ. టి. ఎఫ్. 10 వరతగతి విద్యార్థుల కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తయారు చేసిన మోడల్ పేపర్స్ ను ప్రచురించడం అభినందించ దగ్గ విషయమని, విద్యార్థులు ఈమోడెల్ పేపర్స్ ను 100రోజుల యాక్షన్‌ప్లాన్‌లో విద్యార్థులను క్రమం తప్పకుండా చదివించి,మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రతి సంవత్సరం రూపొందిస్తు న్న మోడల్ పేపర్స్‌ను స్పాన్సర్‌ద్వారా అనేక ప్రాంతాలలో ఉచితంగా అందిస్తున్నారని కొనియాడారు. ఈ మోడల్ పేపర్స్ నుంచి గత సంవత్సరం అన్నీ సబ్జెక్టులలో 70 కి పైగా మార్కులు వచ్చాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు నబీ, రవీంద్రనాథ్, ఉపేంద్ర , ధాత భువనేశ్వరి , పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా గుర్తించాలి.

**తహసీల్దార్,ఎంపీడీఓ,లకు విన్నవించిన వైసీపీ నాయకులు, గ్రామస్తులు**

**శెట్టూరు, డిసెంబర్ 08 ప్రభాతవార్త**



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

మండలపరిధిలోని కనకూరు గ్రామపంచాయతీలో ఉన్న ముచ్చర్లపల్లి గ్రామాన్ని పంచాయతీ గా గుర్తించాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ ఎంపీడీఓ జిలాన్ భాషా లకు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అందించారు. ముచ్చర్లపల్లి గ్రామానికి అతి సమీపంలో ఉన్నటువంటి గ్రామాలు, చౌళురు, మల్లేటిపురం, ఈ రెండింటిలో ఒక గ్రామాన్ని మా గ్రామంలో చేర్చి, ముచ్చర్లపల్లి గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ రెండు గ్రామాలను చేర్చలేని పక్షంలో ముచ్చర్లపల్లి పంచాయతీ గా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంత రాయుడు, సర్పంచ్ ఆవేరి వెంకటేశులు ఎంపీటీసీ నాగమణి ప్రహల్లాద కళ్యాణదుర్గం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు వాల్మీకి విజయ్ కుమార్, వాల్మీకి మాదయ్య,బోయ జయరాములు,వీరనాగప్ప, మెంబర్ రంగప్ప,శాంతి కుమార్,చిత్తరంజన్, చిత్రలింగ, ఆంజనేయులు, మరియు ముచ్చర్లపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తాదుల అన్నదానం కి 25 వేల విరాళం..

**కొత్తచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త.**



అన్నదాన కార్యక్రమం కొరకు కి విరాళం అందజేసిన లీలావతి జయప్ప దంపతులను సత్కరిస్తున్న గురు స్వాములు దృశ్యం

కొత్తచెరువు మండల కేంద్రం కు చెందిన లీలావతి జయప్ప దంపతులు వారి కుమారులు సురేంద్రబాబు చేతి ల మీదుగా అయ్యప్ప స్వామి భక్తాదుల అన్నదాన కార్యక్రమం కొరకు 25వేల రూపాయలు విరాళం ను గురుస్వాముల కు అందజేశారు ఈ సందర్భంగా ఆ దంపతులను గురు స్వాములు అయ్యప్ప స్వామి భక్తులు వీరికి సత్కారం చేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు కొత్తచెరువు అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి ఏడాది డిసెంబర్ ఒకటి నుంచి 31వ తేదీ వరకు అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహణలో భాగం గా ఒక్కొక్క రోజు ఒక్కొక్క దాతలు ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం కొరకు విరాళాలు అందజేస్తున్నారు. ప్రతిరోజు దాదాపు 500 మంది పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.

## మిగులు స్థలాలలో దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న కూటమి నేతలు

**తహసీల్దార్ కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్ సీపీ నేతలు**

**బత్తలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



అక్రమ నిర్మాణాలపై తహసీల్దార్ స్వర్ణలతకు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాము అధికారంలో ఉన్నాం. మమ్మల్ని అడ్డుకునే అధికారం ఎవరికుంది. తాము ఏమి చేసినా అడిగే నాథుడే లేరంటూ కూటమి నేతలు దౌర్జన్యంగా కోసు (మిగులు) స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాఖి ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులకు వైఎస్సార్‌సీపీ నేతలు వినతి పత్రం అందజేశారు.



జగనన్న లే అవుట్లో అక్రమ నిర్మాణాలకు సిద్ధం చేసిన రాళ్లు

వివరాల్లోకి వెళ్లితే మండల కేంద్రమైన బత్తలపల్లిలోని తాడిపత్రి రోడ్డులో గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మాణాల్లో భాగంగా జగనన్న లేఅవుట్ వేసి స్థలాలు పంపిణీ చేశారు. లే అవుట్ చేసే సమయంలో ఒకటిన్నర సెంటు స్థలం రాకుండా కోసులుగా వచ్చిన స్థలాలను వదిలేశారు. అదేవిధంగా తాడిపత్రి రోడ్డు విస్తరణ జరిగితే రోడ్డుకు స్థలం కూడా వదిలేసి ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ మిగులు స్థలాల్లో ముందు చూపుగా కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టేలా స్థలం వదిలారు. అయితే గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు పొంది, వారి ఇంటి ముందు ఉన్న మిగులు స్థలాలు(నెంబర్ లేని ప్లాట్లు)ను రోడ్డు విస్తరణకు వదిలేసిన స్థలాలను కలుపుకొని కూటమి నేతలు అండతో కొందరు దౌర్జన్యంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. తమ ఇంటి ముందు ప్లాట్లు లేవని అప్పట్లో అధికారులు తమకు చెప్పారని, మిగిలిన స్థలం డ్రైనేజీకి వాడుకుంటామని చెప్పారని ఇప్పుడు నిర్మాణాలు చేపడితే ఎలా అంటూ దౌర్జన్యకారులకు అడుచెప్పడానికి వెళ్లితే నానా దుర్భాషలాడుతున్నారని కాలనివాసులు వాపోయారు. తాము అధికారంలో ఉన్నామని, వారు అడ్డుచెప్పితే అంతే అంటూ హెచ్చరిస్తున్నట్లు వాపోయారు. గత వారం రోజుల క్రితం ఇలా అక్రమ నిర్మాణాలు చేపడితే అడుపడ్డారని, వారం రోజుల తర్వాత తిరిగి నిర్మాణ పనులు చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సమస్యపై కాలనీ వాసులు వైఎస్సార్‌సీపీ నేతల దృష్టికి తీసుకురావడంతో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ స్వర్ణలత మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు ఎవరు చేపట్టినా చర్యలు తీసుకుంటామన్నారు. అక్కడ అక్రమద ఖనిర్మాణాలు జరగకుండా చూస్తామన్నారు తహసీల్దార్ను కలిసినవారిలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్కుమార్, నియోజకవర్గ కల్చరల్ నింగ్ అధ్యక్షులు షరాబ్ యోగానంద ఆచారి. మాజి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి పోట్లమర్రి సర్పంచు ఆక్కిం డామోదర్, గ్రీవెన్స్ వింగ్ అధ్యక్షులు ఈడిగ కాశప్ప, మైనార్టీ నాయకులు నడిమింట్ షేక్షావలి, షాపు, బాజావలి, వాల్మీకి సంఘం రాయల సీమ ఇంచార్జ్ బోయ సాంబ, కొండారుపల్లి ఈశ్వరయ్య. ఎస్సీ సెల్ నాయకులు ముసలప్ప, రాజశేఖర్రెడ్డి పాల్గొన్నారు.

## లయన్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రోగులకు అన్నసంతర్పణ

**కళ్యాణదుర్గం డిసెంబర్ 8 ప్రభాతవార్త**



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అన్న సంతర్పణ నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో సోమవారం దివ్యాంగులకు రోగులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పగడాల మల్లికార్జున కార్యదర్శి కంబాల తిమ్మారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ దుర్గం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సందర్భంగా సుమారు వంద మంది రోగులకు ఆహారాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకొని ఆచరించండి

**బత్తలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



ఘనజీవామృతం ఎలా చేసుకోవాలో వివరిస్తున్న డీపీఎం లక్ష్మానాయక్

ప్రకృతి వ్యవసాయం అంటే ఏమిటో తెలుసుకోండి, తరువాత సాగు విధానాన్ని ఆచరించాలని శిక్షణకుఎంపికైన ట్రైనీ ఐసీఆర్పీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రాజెక్టు మేనేజరు (డీపీఎం) లక్ష్మానాయక్ పేర్కొన్నారు. సోమవారం ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎన్యఫ్) కొత్తగా ఎంపికైన ట్రైనీ ఐసీఆర్పీలకు బత్తలపల్లి, గంటాపురం గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న పొలాల వద్దకు తీసుకువచ్చి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ముందుగా సాగు విధానం తెలుసుకునే పంటలు సాగు చేయాలన్నారు. అయితే ఎలాంటి రసాయనక మందులు వాడకుండా కేవలం ప్రకృతిలో సహజంగా దొరికే ఆవు పేడ, ఆవు మూత్రం ద్వారా జీవామృతం, ఘనజీవామృతం తదితర ద్రావణం తయారు చేసుకొని పంటలకు పిచికారి చేయాలన్నారు. వాటిలో ఎలా తయారు చేసుకోవాలో వారికి చేసి చూపించారు. అనంతరం రైతులు సాగు చేసిన పొలాల్లో సాగు చేసిన పంటలలోకి తీసుకువెళ్లి వాటి గురించి వివరించారు. వాటిలో ఏటిఎం మోడల్ అంటే ఏమిటి. పీఎండీఎస్ మోడల్ అంటే ఏమిటో వివరించారు. ఇలా ప్రకృతి వ్యవసాయం చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో పోగ్రాం మేనేజర్ డాక్టర్ నరేంద్ర, ఎంటి హరికుమార్. ఎల్ వన్ నరసింహులు, ఎల్. టూ. ఎల్ త్రిలు. ఎన్ఎస్ఐ. ఎంఎంఎల్ఎఫ్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి**

**గుంతకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



ఆర్డీవోకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సిండికేట్‌గా ఏర్పడి రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పత్తి, మొక్కజొన్న, అరటి, ఉల్లిగడ్డ పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వ్యాపారులు మండి ఓనర్లు కుమ్మక్కై అరటిని కేవలం కిలో 2 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో పెట్టుబడులు కూడా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. మార్కెట్‌లో మాత్రం డజన్ అరటి పండ్లు 50 నుండి 60 రూపాయలు విక్రయిస్తూ ప్రజలను నిలువున మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న అరటి రైతు నాగలింగం కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు చెల్లించి ఆదుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి, రామదాసు, నాయకులు షేక్షావలి, బాషా, నారాయణ, రామాంజి పాల్గొన్నారు.

## నియోజకవర్గ వైకాపా టి ఏ అధ్యక్షుడిగా ఆలదపల్లి కృష్ణమూర్తి

**అమరాపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త**



వైకాపా టి ఏ అధ్యక్షుడు కృష్ణమూర్తి దృశ్యం

మడకశిర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తిని నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ వైకాపా ఉపాధ్యాయ సంఘం తరపున నియోజకవర్గం లో పార్టీ బలోపేతం చేసేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు పదవి రావడానికి కృషి చేసిన వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీమంత్రి నరసే గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, వైకాపా రాష్ట్ర బీసీ విభాగ ఉపాధ్యక్షుడు కాంతరాజు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర వక్కలిగ వైకాపా అధ్యక్షులు రంగేగౌడ్, మరియు మండల కన్వీనర్లకు ఎంపీపీ లకు ఎంపీటీసీలకు సర్పంచులకు, మాజీ సర్పంచులకు, వైకాపా అనుబంధ సంస్థల నాయకులకు మరియు వైకాపా కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలిప్రిన్సిపాల్ కే ప్రియాంక

**అమరాపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ కె ప్రియాంక మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన విద్యను అలవర్చుకోవాలని దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అవసరమని ఆమె పేర్కొన్నారు. ఇందులో ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ మేనేజర్ సూర్యదేవర నాయక్, వైస్ ప్రిన్సిపాల్ ఏ అనుమన్న, ఈ ఎన్ మంజునాథ్, మహమ్మద్ అలీ మరియు బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం 150 రోజుల ప్రత్యేక ప్రణాళికలతో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ అవర్స్‌లను కేటాయించడం జరిగిందని దీనిద్వారా రాబోవు పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉందన్నారు. కేవలం మూడు నెలల్లోనే పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ఇంటి వద్ద చదువుకొని విధంగా ప్రత్యేక కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్య కారణం విద్యార్థుల్లో మంచి నడవడిక మరియు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన చదువును అందించాలని లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

## ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయస్థానం సాదించిన ధర్మవరం విద్యార్థులు

**ధర్మవరంటౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త**



రాష్ట్రస్థాయి ఫ్లోర్ బాల్ పోటీల్లో ప్రతిభకనబరచిన ధర్మవరం విద్యార్థినిలు

ధర్మవరం పట్టణం లోని మున్సిపల్ బీఎస్ఆర్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 6,7 తేదీలలో నరసరావుపేట లోని కేశానిపల్లిలో జరిగిన ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి ద్వితీయస్థానం సాధించినట్టు పాఠశాల హెచ్ఎం. జ్యోతిలక్ష్మి, పీఈటీ లక్ష్మీనారాయణలు పేర్కొన్నారు.పాఠశాలలో 9వతరగతి చదువుతున్న విద్యార్థినిలు కీర్తి, పావని, సహస్ర రెడ్డి, ఈశ్వరి, 8వతరగతి చదువుతున్న నీలు హేమశ్రీ, అంజయ్, రోహిణి, 10వతరగతి చదువుతున్న ఉషశ్రీ. శ్రీదేవిలు ఫ్లోర్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో సత్తాచాటి ద్వితీయస్థానం సాధించి రజత పతకం కైవసం చేసుకున్నారని వారు తెలిపారు. విద్యార్థినిలు జిల్లా, రాష్ట్రానికి పేరుప్రతిష్టలు తీసుకురావడం గర్వించదగ్గ విషయమన్నారు. తెలి

## అంజన్న హుండీ లెక్కింపు

**రొళ్ల డిసెంబర్8 ప్రభాతవార్త:**



హుండీలోని నగదును లెక్కిస్తున్న ఆలయ కమిటీ సభ్యుల దృశ్యం

మండలంలోని టీడీపల్లిలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి హుండీలో వేసిన నగదును ఆలయ కమిటీ సభ్యులు సోమవారం లెక్కించారు. ఆలయంలో నూతన విగ్రహం ప్రతిష్ఠించి నెల రోజులైందన్నారు. ఇప్పటికి రూ.17,260 ఆదాయం వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నగదును ఆలయ అభివృద్ధికి వినియోగిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## ఈనెల 13వ తేదీన కళ్యాణదుర్గంలో హిందూ సమ్మేళనం

**కళ్యాణదుర్గం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 13వ తేదీన శ్రీ పద్మావతి గోవిందరాజులు కళ్యాణమంటపంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు గురుస్వామి వెంకటేశులు శివ ప్రకాష్ డాక్టర్ రాజేష్ రమణఆహ్వాన తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా హిందూ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొనాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబును ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో హిందూ సమ్మేళన ఆహ్వానపత్రాలను విడుదల చేశారు.

## జూదంపై పోలీసులు దాడులు

**రొళ్ల డిసెంబర్ 4 ప్రభాతవార్త:**



కేసు పై వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ వీరనరేష్

మండలంలోనీ చిగమతిఘట్ట గ్రామ పొలిమేరలో జూద కేంద్రం పై సోమవారం స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 10 మంది జూదారులో 9 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.9,400 నగదు స్వాధీనం చేసుకుని 10 మంది పై కూడా కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ వీరనరేష్ తెలిపారు. ఒక్కరు పరారీలో ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మౌళిక వసతులకై వినతి

**గుత్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని పైమాలవాడ వీధిలో మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆ ప్రాంతవాసులు డిమాండ్ చేశారు. తమ కాలనీ లో 2006 సంవత్సరం లో సత్యసాయి వాటర్ పైపులు వేశారని, అప్పటి నుండి ఇప్పటిదాకా నీరు సరఫరా కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వీధిలైట్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని కోరుతూ వారు సోమవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేసీశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, చిన్న వెంకటేష్, పరమేష్, చంద్ర, చింతలయ్య, రాజు, రంగా, లీలావతి, లక్ష్మీదేవి, లాలెమ్మ, కమల, తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు సమస్యలు పరిష్కరిస్తామని కమీషనర్ హామీ ఇచ్చారు.

## ఈ నెల 11న చలో ధర్మవరం

**-కూటమి శ్రేణులకు పిలుపునిచ్చిన...మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ**

**గోరంట్ల, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి అధ్యక్షులు

ఈనెల 11న ధర్మవరం పట్టణంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్ మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ ఆధ్వర్యంలో ధర్మవరంలో నిర్వహించబోతున్న మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గోరంట్ల మండల కూటమి శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా బిజెపిఅధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మవరంలో ఏర్పాటుచేయబోతున్న మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహ ప్రారంభోత్సవానికి ప్రతి ఒక్కరూ తరలిరావాలని ప్రజలు సైతం పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడల చంద్రారెడ్డి, మేదర శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, పూలగంగాధర్, భజంత్రీశంకర, నాగరాజుయాదవ్, జెకె జగన్, కొర్రు ఆంజనేయులు, లక్ష్మీనరసు, వెంకటాచలం, హరీష్, లక్ష్మిరెడ్డి, షబ్బీర్, కాటేపల్లి అశ్వర్థ, ముంతాజమ్మ, రామాంజనమ్మ, లక్ష్మీదేవమ్మ, పార్వతీబాయి, శాంత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ సెక్రటరీని కలిసిన ఈవో మేడేపల్లి విజయరాజు

**-ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరణ**

**గుంతకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



చీఫ్ సెక్రటరీకి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందచేస్తున్న ఈవో

రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ను ఆంజనేయస్వామి దేవాలయం కార్యనిర్వాహక అధికారి మేడేపల్లి విజయరాజు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందచేశారు. గుత్తి మండలం బాటసుంకలమ్మ దేవాలయానికి వచ్చిన ఆయనను కలిసి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. భక్తులకు కనీస వసతులు, వసతి గదులు, అన్నదానం, పారిశుద్ధ్య పనులు, ఆన్‌లైన్ సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని సెక్రటరీ ఆదేశించినట్లు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో దేవస్థానం ప్రధాన అర్చకులు, వేద పండితులు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి

**గుంతకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ఈనెల 12న అనంతపురం నగరంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం స్థానిక ఇల్లూరి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఈ నెల 12న ఉదయం 10 గంటలకు భారతరత్న వాజ్‌పేయి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిమి రామాంజనేయులు, పట్టణ అధ్యక్షులు వడ్డే రమేష్, నాయకులు రవిబాబు, అశోక్‌నాయక్, బండారి కృష్ణమూర్తి, గుర్రం సూర్యనారాయణ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులూ మీ భవిష్యత్ మీ చేతుల్లోనే : సీఐ సురేష్

**పావగడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త**



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న సిఐ సురేష్, తదితరులు

విద్యార్థులు తమ ఉత్తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని, అది మీ చేతుల్లోనే ఉంటుందని పావగడ సీఐ సురేష్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఎస్‌కె బయలురంగ మందిరంలో ఏర్పాటు చేసిన పొగాకు ముక్త కర్ణాటక అభియాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి ధ్యేయంతో కొనసాగాలని కష్టపడి శ్రద్ధగాచదవాలన్నారు. దురలవాట్లకు దూరంగాఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్తు పదార్థాలకులోను కావద్దని సూచించారు. మొబైల్ ఫోన్లను కూడా అతి తక్కువగా ఉపయోగించడం మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అసాంఘిక కార్యకలాపాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఉత్తమ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రూరల్ సీఐ గిరీష్ మాట్లాడుతూ..సినిమాలలో నేరాలను ఫోకస్ చేసి చూపుతారని వాటికి విద్యార్థులు ఆకర్షణ కాకూడదని సూచించారు. బాల్యవివాహాలను చేయడం చట్టపరంగా నేరమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు లోను కాకుండా విద్యపై శ్రద్ధ వహించాలని ఉన్నత స్థానాలను చేరుకోవాలని సూచించారు. ఫోక్సో గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌కె కళాశాల ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అఖండ 2 సినిమా విడుదలకు విఘ్నాలు తొలగాలని శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**పావగడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త**

నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమా విడుదల నిలిచిపోయిన కారణంగా బాలకృష్ణ అభిమానులు పరిటాల వెంకటేష్, శాంతి మెడికల్ దేవరాజ్ ఆధ్వర్యంలో సోమవారం శనీశ్వర స్వామి, శీతలాంబ దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి త్వరలోనే విఘ్నాలు తొలగి సినిమా విడుదల కావాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా పరిటాల వెంకటేష్ మాట్లాడుతూ.. సినిమా నిర్మాతకు సంబంధించిన ఆర్థికపరమైన సమస్యలతో అఖండ-2 విడుదల కాలేదన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అనంతపురం ఎన్‌బికె సహాయ హస్తం జగన్ అనంతపురం నుంచి సోమవారం సినిమాలో ఉపయోగించిన వాహనాన్ని, త్రిశూలం, ఢమరుకంను పావగడకు తీసుకువచ్చి శని మహత్మ దేవస్థానంలో వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్ నల్ల బట్టలు ధరించి పూజలో పాల్గొనడం విశేషం. త్వరలోనే విఘ్నాలు తొలగి అఖండ-2 సినిమా విడుదల కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌కె సంఘం అధ్యక్షుడు అనిల్ కుమార్, పావగడ మాజీ మున్సిపల్ చైర్మన్ మానం వెంకటస్వామి, అమిలినేని మూర్తి, అమిలినేని నరేష్, జెసిబి నాయుడు, తాళ్ళూరు గోవిందు, గోపాల్, వీరభద్ర, ఆటో సత్తి తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 08-12-2025 PM 11:27 Page 1



## పూర్తయిన మినీ అంగన్వాడి కార్యకర్తల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 8, ప్రభాతవార్త :
శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 370 మంది మినీ అంగన్వాడి కార్యకర్తలను పారదర్శకంగా మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని ఐసిడిఎస్ పిడి ప్రమీల రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్‌గ్రేడేషన్ కార్యక్రమం పూర్తిగా కమిటీ ఆదేశాలు, అర్హత ప్రమాణాలు, నియమాల ప్రకారం నిష్పాక్షపాతంగా చేపట్టినట్లు అధికారికంగా తెలియజేశారు. అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో ఎలాంటి అనైతిక ప్రయోగాలు, డబ్బు లావాదేవీలు జరగవని, జిల్లా స్థాయిలో తీసుకున్న ప్రతి నిర్ణయం పారదర్శకతకు కట్టుబడి ఉంటుందన్నారు. ఏ మినీ అంగన్వాడి కార్యకర్త అయినా ఎవరైనా అధికారులకు డబ్బు ఇవ్వడానికి ప్రయత్నించినా, డబ్బులు ఇచ్చినా ఎటువంటి విచారణ అవసరం లేకుండానే సంబంధిత కార్యకర్తను వెంటనే పదవి నుండి తొలగిస్తామని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి అర్హత కలిగిన వారికి మాత్రమే ప్రమోషన్ లభించినదని, భవిష్యత్తులో కూడా శాఖ ద్వారా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## ఈనెల 9, 10 తేదీలలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి పర్యటన

పుట్టపర్తి (కలెక్టరేట్), డిసెంబరు 8, ప్రభాతవార్త
ఈనెల 9, 10 తేదీలలో శ్రీసత్యసాయి జిల్లాలో రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా అంగన్వాడి కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలు, చౌక దుకాణాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలలో న్యూట్రిషన్ కార్యక్రమాలు, హెల్త్ పారామీటర్ అమలు, ఇతరత్రా అంశాలు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆహార కమిషన్ సభ్యుల పర్యటనను సమన్వయం చేసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా పౌరసరఫాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా న్యాయవాదులు కోటి సంతకాలు సేకరణ

పెనుకొండ డిసెంబర్ 8 (ప్రభాత వార్త)


వై ఎస్ ఆర్ సి పి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ దృశ్యం

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెనుకొండ పట్టణము నందు సోమవారం వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వము ప్రవేట్ పరం చేయాలని చూస్తున్నందున వాటిని వ్యతిరేకిస్తూ ప్రజల అభిప్రాయాన్ని తెలియజేస్తూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. మెడికల్ కాలేజీల పిపిపి విధానంపై ప్రజల వ్యతిరేకతను తెలియజేస్తూ వారి నుంచి సంతకాలను సేకరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేశారు ఇప్పుడు 7 మెడికల్ కళాశాలలు పూర్తిస్థాయిలో నిర్మాణం పూర్తి అయినాయి, మిగతా 10కళాశాలలుకాక వివిధదశలలో నిర్మాణంలో ఉన్నాయి అతి తక్కువ పెట్టుబడితో నిర్మాణాల పూర్తిచేయవచ్చుకానీ కూటమి ప్రభుత్వము ప్రైవేటుకు ఇవ్వడం వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిం చామనీ తెలిపారు. ప్రభుత్వ వైద్యకళాశాలవలన ఎంతోమంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వైద్య విద్య మాత్రమే కాకుండా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందుతుందని, వాటిని కూటమి ప్రభుత్వము తుంగలోకి తొక్కి స్వార్థ ప్రయోజనాల కోసం చూస్తున్నదని న్యాయవాదులు తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, పెనుకొండ నియోజగవర్గం లీగల్ సెల్ అధ్యక్షులు విశ్వనాధ్ నాయక్, జావిద్, మాజీ అధ్యక్షులు అస్వర్థనారాయణ, సోమందేపల్లి వైసీపీ సెల్ అధ్యక్షులు బాలాజీ, నాగిరెడ్డి, గంగే నాయక్, హరీష్, వైఎస్ఆర్సిపి నియోజకవర్గం యువ నాయకులు ప్రకాష్ రెడ్డి, తదితర న్యాయవాదులు, పాల్గొన్నారు.

## ఆలదపల్లిలో ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాలు


కోటిసంతకాల సేకరణ దృశ్యం

అమరాపురం డిసెంబరు 8 ప్రభాతవార్త
మెడికల్ కళాశాల ప్రైవేటీక రణను నిరసిస్తూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆలదపల్లిలో వైకాపాసీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఆలదపల్లి, కనకనపల్లి గ్రామాల్లో ఏర్పాటుచేసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పంచాయతీ వైకాపా కన్వీనర్ రవికుమార్, ఎంపిటీసి కెంచప్ప, ఈరనాగప్ప, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి, లోకేష్, జగన్నాథ్, భరత్ రాజు, ముద్దీరప్ప, గోవింద్, బాబు, శివానంద, రాజప్పల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రతి ఇంటింటికి వెళ్లి నిర్వహించారు. అనంతరం నాయకులుమాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తక్షణమే వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైద్య విద్య సామాన్య నిరుపేదలకు అందని ద్రాక్ష పండులా తయారైందన్నారు. కరోనా సమయంలో ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కూడా రాష్ట్ర అభివృద్ధికి జగన్ మోహన్ రెడ్డి కృషి చేశారని కొనియాడారు. చంద్రబాబు కల్లి బుల్లి మాటలకు ప్రజలు మోసపోయి కూటమి ప్రభుత్వాన్ని గద్దినెక్కిస్తే నిలువున చంద్రబాబు ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

ధర్మవరం రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త


చర్చి పెద్దలను సత్కరిస్తున్న దృశ్యం

ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం యునైటెడ్ హాస్టల్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలను ఉదయం 10 గంటల నుండి ఒంటిగంట వరకు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా పాస్టర్ సంతోష్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. ఐపిసి రైల్వే క్వార్టర్స్ నందు గల చర్చి లో నిర్వహించిన వేడుకలకు అన్ని సంఘాల పాస్టర్లు పెద్దలు హాజరయ్యారు. చర్చిలో పాస్టర్ సంతోష్ దేవుని వాక్యములను క్రైస్తవ సభ్యులకు వినిపించి అందరిని అలరించారు. అనంతరం క్రైస్తవ సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా పాస్టర్ శామ్యూల్ సతీమణి ప్రభ కుమారిని సత్కరించి మేమెంటో అందించి ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు షేక్ మోజేష్ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పి జే సల్మాన్, కోశాధికారి గ్రేసయ్య కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనగోలు కేందాలు ఏర్పాటు చేయాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు వైఎస్సార్‌సీపీ శ్రేణుల ధర్నా
- తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడుకు వినతి


తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త
పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే నియోజకవర్గంలో మొక్కజొన్న కొనగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరతో పంటను కొనగోలు చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం డిమాండ్ చేసింది. సోమవారం ఆ పార్టీ శ్రేణులు ఉరవ కొండ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు ఎం.సిద్దప్ప, ఎంపీపీ ఎం.నరసింహులు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు జి.ఎర్రిస్వామిరెడ్డి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.సి.ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కె.గోవిందు, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తదితరులు మాట్లాడుతూ వేలు, లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట సాగు చేస్తే గిట్టుబాటు ధరలేక రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో దళారులు నిర్ణయించిన ధరలకే పంటను విక్రయించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క మొక్కజొన్న పంటకే కాకుడా అరటి, కంది, వేరుశెనగ, వరి, ఉల్లి లాంటి పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లేవని వాపోయారు. కొన్ని పంటలకు ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుందితప్ప కొనగోలు కేంద్రాలను పెట్టి పంటల కొనగోలుకు మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. ఉరవకొండ డివిజన్‌లో 2,500 ఎకరాల్లో మొక్కజొన్న సాగైందని ప్రభుత్వం క్వింటాల్‌కు 2,400 మద్దతు ధర ప్రకటించగా బహిరంగ మార్కెట్‌లో 1,600 కూడా ధర పలుకడం లేదని వాపోయారు. రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తాజాగా అమెరికా నుండి 5 లక్షల టన్నులు మొక్కజొన్న దిగుమతి చేసుకొని రైతులను మరింత సంక్షోభవంలోకి నెట్టిందని మండిపడ్డారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేవలం 300 కోట్ల రూపాయలు కేటాయించడంవల్ల నష్టపోయిన రైతులకు ఎలాంటి ప్రయోజన ం లేకుండా పోయిందన్నారు. ధరల స్థిరీకరణ నిధిని 3,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఏవో బి.రామకృష్ణుడుకు వినతిప త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాములు, దయ్యాల నాగరాజు, ఎస్.ఈశ్వర్‌బాబు, బి.వెంకటరెడ్డి, ఆర్.వీరేంద్రగౌడ్, డిష్ సురేష్, బి.వెంకటేశ్వర్లు, బి.విజయకుమార్, మహానంది, వేమయ్య, బి.మల్లికార్జున, కె.ధనుంజయ, బి.ఆనంద్, వద్దే ఆంజినేయులు, పి.నాగప్ప, బి.మారుతి, ఆర్.సురేంద్ర, ఎం.మారుతి, వి.లాలుస్వామి, జోగి భీమన్న, సి.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఎన్ఆర్ఐ

బత్తలపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త


విద్యార్థులతో ఎన్ఆర్ఐ బాబుప్రసాద్. సరస్వతి తదితరులు

సొంత గ్రామంలో ఆలయంకు, విద్యార్థులకు సాయం అందించి తన ధాతృత్వంను చాటుకున్నారు. మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన చిందులూరి బాబుప్రసాద్ అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన గత ఖిఏడాది గ్రామంలోని రామాలయాన్ని రూ.5 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశారు. సోమవారం గ్రామానికి తన భార్య సరస్వతితో కలిసి రామాలయంలో సీతారామాంజనేయ, రాధాకృష్ణ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు చేరుకుని అక్కడ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత గ్రామానికి రావడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎక్కడ ఉన్నా మనం పుట్టిన ఊరిపై మమకారం తగ్గదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఆంజన, గ్రామ నాయకులు మోహన్. వేణు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి పలువురు చేరిక


38 వార్డుకు చెందిన పలువురు బీజేపీలోకి చేరుతున్న దృశ్యం

ధర్మవరంటౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త
పట్టణంలోని 38వ వార్డుకు చెందిన పలువురు సోమవారం బీజేపీలోకి చేరారు. 38వ వార్డుకుచెందిన టిప్పుసుల్తాన్, మిత్రబృందం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీనేత కృష్ణాపురం జమీర్ ఆధ్వర్యంలో బీజేపీలోకి చేరిన వారికి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు పార్టీ కండువాలు వేసి సాదారంగా ఆహ్వానించారు. అనంతరం హరీశ్‌బాబు మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వం, రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌యాదవ్ సేవాదొరణితో ప్రేరణపొంది పార్టీలోకిచేరడం జరిగిందన్నారు. టిప్పుసుల్తాన్, మిత్రబృందం బీజేపీబలోపేతానికి కృషిచేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, పట్టణ, రూరల్ అధ్యక్షులు జింకాచంద్ర, గొట్లూరు చంద్ర నాయకులు, పోతుకుంట రాజు, నబీరసూల్, చిన్నలింగమయ్య, గంగాధర, వేణు, బోయ నరసింహులు, బిల్లేశిన, వద్దేశినా పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి

వజ్రకరూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త


విద్యార్థినిలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న అధికారులు

బాలికలు అన్ని రంగాలలో రాణించాలని ఎంఈఓ ఎర్రి స్వామి విద్యార్థినిలకు సూచించారు. సోమవారం మండలంలోని తట్రకల్లు కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినిలకు బాలికల విద్యా అవకాశాలు, రక్షణ, బాలికల చట్టాలు గురించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్య కున్న ప్రాధాన్యత గురించి వారికి తెలియజేశారు. విద్యార్థినిలకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు సౌకర్యాలు గురించి వివరించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే కష్టనష్టాలు గురించి తెలిపారు. నైతిక విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని సూచించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే 112, 100, 1098 లకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, సిడిపిఓ శ్రీదేవి, సోషల్ వర్కర్ వెంకట కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా సమన్వయకర్త, కృష్ణమూర్తి, సూపర్వైజర్ రజియా పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి

- జిల్లా ఎస్పి ఎస్.సతీష్‌కుమార్

పుట్టపర్తి, డిసెంబర్ 08, ప్రభాతవార్త


ఫిర్యాదు దారుల సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా ఎస్పి ఎస్.సతీష్‌కుమార్


నడవలేని వారి వద్దకే వెళ్ళిసమస్యలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా ఎస్పి దృశ్యం

పిజిఆర్ఎస్ కార్యాక్రమంలో ప్రజలు అందించే పిటీషన్‌లను లోతుగా పరిశీలించి సత్వర పరిష్కారంచూపాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాపోలీసు కార్యాలయం నిర్వహించిన పిజిఆర్ ఎస్ కార్యాక్రమానికి 114 పిటిషన్లు అందాయి. నడవలేని వికలాంగుల వద్దకే జిల్లా ఎస్పి వెళ్ళి వారి సమస్యను విని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారించి మొదటిసారే చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ ఎస్ ఇందిర, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి సెల్ సీఐ ఇస్మాయిల్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్‌లో రొళ్ల గురుకుల విద్యార్థులు ప్రతిభ

రొళ్ల డిసెంబర్8 ప్రభాతవార్త:


రన్నర్‌గా నిలిచిన విద్యార్థులు దృశ్యం

రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ లో రన్నర్స్ గా రొళ్ల గురుకులం విద్యార్థులు నిలిచారు. ఆదివారం నంద్యాల జిల్లా డోన్ పట్టణం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం లో జరిగిన రెండవ ఏపీ గ10 టెన్నిస్ బాల్ క్రికెట్ అంతర జిల్లాల ఛాంపియన్షిప్ 2025 సబ్ జూనియర్స్ బాలుర విభాగంలో జరిగింది. అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా జట్టు తరపున రొళ్ల గురుకుల పాఠశాల విద్యార్థులు 15 మంది ఫైనల్ లో అనంతపురం జిల్లా జట్టు తో పోటీపడి టోర్నమెంట్ రన్నర్స్ గా నిలిచారు. రన్నర్స్ గా గెలుపొందిన క్రీడాకారులను గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల బృందం అభినందించింది.

## తీరు మార్చుకోని హెచ్ఎం ను తక్షణమే విధులు నుండి తొలగించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ డిమాండ్
గుమ్మఘట్ట డిసెంబర్ 08 ప్రభాత వార్త


ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ

గుమ్మఘట్ట మండలం పూలకుంట గ్రామంలోని అయ్యప్ప నగర్ లో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులను నిర్వర్తిస్తున్న హెచ్ఎం బషీర్ ను తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు విధుల నుండి పూర్తిగా తొలగించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు.... ఈ హెచ్ఎం ఎక్కడ విధులు నిర్వర్తించిన అక్కడ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులను గురిచేయడం ఇతనికి పరిపాటిగా మారిందని, దీనితోపాటు సమస్యలు కూడా అదే విధంగా ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ హెచ్ఎం విద్యార్థులకు అందిస్తున్నటువంటి భోజన విషయంలో కూడా ఒక నియంతల వ్యవహరిస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారంగా నాణ్యమైనటు వంటి భోజనాన్ని అందించకుండా ఇష్టానుసారంగా విద్యార్థులకు భోజనాన్ని అందించడంలో ఈయన దిట్ట అని, దీన్ని ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తే వారిపై కూడా విరుచుకుపడేటటువంటి ఒక నియంత లక్షణాలు ఉన్నటువంటి ఈ హెచ్ఎం వల్ల ఆయావిద్యార్థులు తల్లిదండ్రులు సమస్యలను ఎదుర్కోవడమే తప్ప మరొకటి లేదని అన్నారు. కనీసం విద్యార్థులకు తాను పనిచేస్తున్నటువంటి పాఠశాలలో మరుగుదొడ్లు ఏ స్థితిలో ఉన్నాయో గుర్తించి వాటిని మరమ్మత్తులు చేపట్టి విద్యార్థులకు ఉపయోగంలోకి తీసుకు రావలసినటువంటి ఒక హెచ్ఎం ఆదిశగా పనులుచేయకుండా, మరుగు దొడ్లపై ప్రశ్నిస్తే ఆ విద్యార్థులను బండబూతులు తిట్టేటటువంటి నైజం కలిగిన ఇలాంటి హెచ్ఎంల వల్ల విద్యార్థులకు ఎటువంటి ఉపయోగం లేదని మండిపడ్డారు. గతంలో కూడా ఈ హెచ్ఎం ఇలాంటి పనులనే చేయడం వలన ఈయన తీరుకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పెద్ద ఎత్తున పోరాటం చేసిందని ఎస్ఎఫ్ఐ చేసినటువంటి పోరాటానికి స్పందించినటువంటి జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టి ఈ హెచ్ఎం ను సస్పెండ్ చేయడం కూడా జరిగిందని, అయినా ఈ హెచ్ఎంలో ఎక్కడ కూడా మారినటువంటి లక్షణాలు కనబడడం లేదని అందుకు పూలకుంట గ్రామంలో జరిగినటు వంటి ఈ సంఘటనే నిదర్శనం అని అన్నారు. ఈ హెచ్ఎం ఎక్కడున్నా ఇలాంటి సంఘటనలు ఎదురవుతాయని కాబట్టి జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి తక్షణమే ఈయనను సస్పెండ్ చేయడం కాకుండా పూర్తిగా విధుల నుండే బహిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందని అన్నారు.

## టెట్ పరీక్ష కి ఏర్పాట్లు పూర్తి..

రెండు పరీక్ష కేంద్రాలు లో4520 అభ్యర్థులు హాజరు
కొత్తచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న టీచర్ ఎలిజి బులిటీ టెస్ట్ (ఏపీ టెట్2025) ఈనెల 10వ తేదీ నుంచి 21 వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే మధ్యాహ్నం 2: 30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతిరోజు పరీక్ష రెండు విడతల లో పరీక్ష నిర్వహించబడును టెట్ పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు శ్రీ సత్య సాయి జిల్లాలో 4520 మంది అభ్యర్థులు టెట్ పరీక్షకు హాజరుకానున్నారు వీరికి సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో ఒక పరీక్ష కేంద్రం, బెంగళూరులో ఒక పరీక్ష కేంద్రం లో టెట్ పరీక్ష నిర్వహించబడును తెలిపారు ఆయా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, వైద్య సేవల కోసం ఏఎన్ఎం ను కేటాయించడం జరిగిందన్నారు పరీక్షకు పూర్తి ఏర్పాట్లు చేయడం జరిగింది పరీక్షకి హాజరయ్యే అభ్యర్థులు సెల్ ఫోన్లు అనుమతించబడవు, పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు హాజరు కావాలని అభ్యర్థులకు డిఈఓ సూచించారు.

## ఎట్టకేలకు స్పందించిన విద్యా శాఖ అధికారులు

75 వీరాపురం తాండా స్కూల్ ఎంక్వైరీ చేసిన డిప్యూటీ డిఈవో
గుమ్మఘట్ట డిసెంబర్ 08 ప్రభాత వార్త

గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం తాండ స్కూల్ విషయంలో ఓ ఉపాధ్యాయురాలు జిల్లా విద్యాశాఖ అధికారి కి రాతపూర్వకంగా ఫిర్యాదును ఇవ్వడంతో సోమవారం డిప్యూటీ డిఈవో మల్లారెడ్డి స్కూల్ నందు ఎంక్వయిరీ చేశారు స్కూల్లో ఉన్నటువంటి విషయాలను అడిగి తెలుసుకున్నట్లు డిప్యూటీ డిఈవో మల్లారెడ్డి తెలిపారు ఈ విషయంపై ఎంక్వైరీ రిపోర్టు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకొని పోతామని తెలిపారు

## జిల్లాను బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దుదాం

-జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్
బాల్యవివాహాలపై 1098 కు ఫిర్యాదు చేయవచ్చు


బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేసిన దృశ్యం

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము )డిసెంబరు 8 ప్రభాతవార్త:
బాల్య వివాహ రహితంగా శ్రీ సత్యసాయి జిల్లాను తీర్చిదిద్దడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన "బాల్య వివాహం ఆపుదాం – దేవుని కృపను పొందుదాం" అనే నినాదంతో తయారుచేసిన బాల్య వివాహాల వ్యతిరేక గోడపత్రికను అధికారులతో కలిసి కలెక్టర్


బాల్య వివాహ నిర్మూలన గోడ పత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాను పూర్తిగా బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి అధికారి, స్వచ్ఛంద సంస్థ, గ్రామస్థాయి సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి. బాల్య వివాహం ఒక తీవ్ర సామాజిక సమస్య. ఇది బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకే ఎక్కడైనా బాల్యవివాహం జరిగే ప్రయత్నాలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని సమాచారం అందినా, తెలిసినా 1098 కు ఫిర్యాదు చేయవచ్చు. అలాగే మండల స్థాయి స్పెషల్ ఆఫీసర్లు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో బాల్య వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో విస్తృతమైన అవగాహన తీసుకురావాలని, ఆర్టీసీ బస్సులపై కూడా బాల్య వివాహాల వ్యతిరేక పోస్టర్లు అతికించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా అధికారులు అందరూ కలిసి బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్‌డీఓ సువర్ణ, ఐసిడిఎస్ పీడీ ప్రమీల, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, డీఈవో క్రిష్టప్ప, డీసీపీవో మహేష్, ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళీధర్, సోషల్ వర్కర్ ఆనంద్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల వార్షికోత్సవం

విడపనకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త


విరాలాలు సేకరిస్తున్న దృశ్యం

భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 100 సంవత్సరాలు వేడుకలు నందర్భంగా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో సమాజ మార్పుకు కృషిచేసిన యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం అనంతపురంలో లలిత కళా పరిషత్ హాలులో 11 వ తారీకు జరగను అదేవిధంగా విడపనకల్లు మండల కేంద్రంలో ఈరోజు విరాళాలు సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య నాయకురాలు పార్వతీ ప్రసాదు నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం బి చిన్న రాయుడు విడపనకల్ మండల కార్యదర్శి ఎస్ రసూల్ వలి వజ్రకరూరు కార్యదర్శి సుల్తాన్ నియోజకవర్గం మహిళా సంఘం నాయకురాలు నూర్జాన్ బేగం వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం జి వనజాక్షి వన్నూరమ్మ సంజమ్మ ఏఐఎస్ఎఫ్ ఉరవకొండ కోశాధికారి బి సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కుమ్మరి ఎర్ర స్వామి రామోజీ సీనియర్ నాయకులు ప్రసాద్ సార్ తదితరులు పాల్గొనడం జరిగినది

## మా మనోభావాలు గౌరవించి ఏకలవ్య విగ్రహానికి స్థలం మంజూరు చేయండి

-తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన...సంఘం రాష్ట్ర నేత, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ సెల్ మెంబర్ ఉమాశంకర్
గోరంట్ల, డిసెంబర్ 8 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల పట్టణం, మండలంలో ఎరుకులకులస్తులు దాదాపు పదివేల మంది జనాభా నివసిస్తున్నామని మా కులపు ఆచారాలు, కట్టుబాట్లు, సంస్కృతి, పండుగలకు గోరంట్ల మండలంలో మాకంటూ మా కులదైవము ఏకలవ్య మహారాజు విగ్రహం లేనందున మా ఎరుకల కులస్తులు చాలా ఇబ్బంది పడుతున్నామని అంతేకాకుండా ఆషాడ మాసం తొలి ఏకాదశిరోజున ఆయన జన్మదినాన్ని చేసుకోవాలన్న కూడా మాకంటూ ఏకలవ్య విగ్రహం లేదని ప్రతి కులం వారికి వారి కులము యొక్క మూల పురుషుల విగ్రహాలు ఉన్నాయని మాకు కూడా మా ఏకలవ్య విగ్రహం మరియు ఏకలవ్య భవనం ఏర్పాటు చేయవలసిందిగా ఏపి ఎరుకల ప్రజాసంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ మరియు గోరంట్ల మండల ఎరుకల కులస్తులు తహశీల్దార్ మారుతిప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందచేశారు. ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కొరకు స్థలం మంజూరు చేయాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ సెల్ మెంబర్ దేవరకొండ ఉమాశంకర్, మాజీ ఎంపిటిసి మునిస్వామి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహప్ప, వర్ణప్ప, రమణప్ప, సురేష్, శ్రీనివాసులు, కిష్ట, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు

గుంతకల్లు, డిసెంబర్ 8 ప్రభాతవార్త


ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు సోమవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్మి కులు ఎదుర్కొంటున్న పలుసమస్యలను ఎమ్మెల్యేదృష్టికి తీసికెళ్లినట్లు నాయ కులు దొడ్డప్పతెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాయకులు రామాంజనేయులు, శివ, మస్తానప్ప, ఓబులేసు, తదితరులు ఉన్నారు.

## పేలిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్..!

- ఆయిల్ లీక్ కావడంతో చెలరేగిన మంటలు
- సకాలంలో స్పందించి అదుపుచేసిన ఫైర్ సిబ్బంది

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయి మంటలు చెలరేగుతుండగా ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది



మంటలు అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది

పట్టణంలోని సాయినగర్ ప్రాంతంలో మూతబడిన పాలశీతలీకరణ కేంద్రం సమీపంలోగల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సోమవారం పేలిపోయింది. దీంతో చుట్టుప్రక్కల నివశించే వారు, ట్రాన్స్‌ఫార్మర్ పక్కనగల రోడ్డు గుండా రాకపోకలు సాగించేవారు పరుగులు పెట్టారు. ట్రాన్స్‌ఫార్మర్ నుండి లీకవుతున్న ఆయిల్ కారణంగా మంటలు చెలరేగి ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయినట్లు సమాచారం. సీఐ బి.మహానంది, స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరాను నిలిపివేయించి అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య ఆధ్వర్యంలో మంటలను అర్పివేశారు. ప్రమాదంలో ట్రాన్స్‌ఫార్మర్‌తోపాటు పక్కనగల స్తంభానికున్న ఫీజు బోర్డులు మొత్తం కాలిపోయాయి. అగ్నిమాపకశాఖ సకాలంలో స్పందించి మంటలు అదుపుచేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయిల్ లీకేజీ అవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్‌శాఖ ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని లేకుండా అవి పేలిపోయి ఆస్థి, ప్రాణ నష్టాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

## జై కిసాన్ ఫౌండేషన్ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్

వ్యవసాయాభివృద్ధికి పాటు పడుతూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తున్న జై కిసాన్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్బంగా ఉత్తమ రైతు దంపతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారులను సన్మానించాలని నిర్ణయించడం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగమల్లి ఓబులేష్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్నవారు ఈనెల 15వ తేదీలోగా పురస్కారాలకై దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జై కిసాన్ ఫౌండేషన్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్లూ. జైకిసాన్‌ఫౌండేషన్.కామ్ నుండి దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకొని దాన్ని పూరించి వారి పరిశోధన వ్యాసాలను, సాగు అనుభవాలను జతపర్చి అగ్నిమాపక కార్యాలయం ఎదురుగా గల జై కిసాన్ ఫౌండేషన్ కార్యాలయంలో నేరుగా లేదా ఈ మెయిల్ పంపాలన్నారు. ఇతర వివరాలకు మోబైల్ నంబర్ 80747 80746కు సంప్రదించాలని కోరారు. ఈనెల 23న నిర్వహించే జాతీయ రైతు దినోత్సవంలో ప్రముఖుల సమక్షంలో ఎంపిక చేసిన వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందని నాగమల్లి ఓబులేష్ వివరించారు.

## మాజీ సర్పంచ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ను కలిసి విన్నవించిన వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నాయకులు

లత్తవరం తండాకు చెందిన పి.వెంకటేష్ నాయక్‌ను కులం పేరుతో దూషించి దాడిచేసి హత్యా ప్రయత్నం చేసిన లత్తవరం మాజీ సర్పంచ్ గోవిందప్పపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నాయకులు బాధితుడు పి.వెంకటేష్‌నాయక్‌తో కలిసి సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసులునాయక్, ఉపాధ్యక్షులు వి.గోవిందునాయక్ తదితరులు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన మధ్యాన్నం పి.వెంకటేష్‌నాయక్ ఉరవకొండ నుండి స్వగ్రామం లత్తవరం తండాకు ద్విచక్రవాహనంపై వెళుతుండగా లత్తవరం గ్రామ సమీపంలో తన ముందు లారీ వెళుతూ సైడ్ ఇవ్వకపోవడంతో వెనుక వస్తున్న మాజీ సర్పంచ్ కారుకు ఆయన సైడ్ ఇవ్వలేకపోయాడన్నారు. దీంతో లత్తవరం గ్రామంలో ద్విచక్రవాహనాన్ని ఆపిన మాజీ సర్పంచ్ పి.వెంకటేష్‌నాయక్‌ను చెప్పుతో కొట్టి దుర్భాషలాడి కులం పేరుతో దూషించి అవమానించాడన్నారు. అతనిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ నాయకులు ఆర్.నాగరాజునాయక్, ఆర్. ప్రసాద్‌నాయక్, రేకుల వెంకటనాయక్, ఆర్.ఆంజినేయులునాయక్, ఆర్.సుంకేనాయక్, పి.లక్ష్మన్ననాయక్, పి.ఎర్రిస్వామినాయక్, ఎం.కాశీనాయక్, ఆర్.కుమార్‌స్వామినాయక్, వి.సోమ్లానాయక్, పి.లక్ష్మన్ననాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రబి సీజన్‌కు సబ్సిడి వేరుశనక్కాయల పంపిణీ

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సబ్సిడి వేరుశనక్కాయలను పంపిణీ చేస్తున్న వ్యవసాయ అధికారి, తెలుగుదేశం పార్టీ నాయకులు

మండల కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి పృథ్వీసాగర్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో రబి సీజన్‌కు వేరుశనక్కాయలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. మండలంలో తోటలు సాగు చేసే రైతులకు సబ్సిడి విత్తన వేరుశనక్కాయలను తీసుకోవాలని తెలిపారు. ఒక క్వింటా ధర 9,200 అని, 40 శాతం సబ్సిడి 3,680 పోను రైతు 5,520 చెల్లించాలని, ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తీసుకుని డబ్బులు చెల్లించిన వెంటనే వేరుశనక్కాయలను పంపిణీ చేస్తామని తెలిపారు. మండలానికి 300 క్వింటాళ్లు వచ్చాయని, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల నాయకులు కెంచు రాముడు, నాగరాజు, ఈశ్వరప్ప, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు వాజ్ పేయి



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీనేత హరీశ్ బాబు

ధర్మవరంటౌన్, డిసెంబరు 8 ప్రభాతవార్త

ప్రజాస్వామ్య విలువల పరిరక్షకుడు అటల్ బిహారీ వాజ్ పేయి అని బీజేపీ నియోజకవర్గఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశ మాజీ ప్రదాని శత జయంతి ఉత్సవాల సందర్భంగాధర్మవరంలో వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని కాలేజ్ సర్కిల్లో ఈనెల 11న నిర్వహించడం జరుగుతుందన్నారు. బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక అనుమతితో రాష్ట్రంలోని 25 జిల్లాల్లో వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. అటల్ బిహారి వాజ్ పేయి ఒక పార్టీకి మాత్రమే చెందిన నాయకుడు కాదని ఆయన భారతదేశం మొత్తం గౌరవించే మహోన్నతనాయకుడన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలో ఉన్నప్పుడు కూడా ప్రతిపక్ష నాయకుడైన వాజ్ పేయిను ఐక్యరాజ్యసమితి సమావేశానికి భారత ప్రతినిదిగా పంపాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ప్రతిపక్ష నాయకుడైన వాజ్ పెయిను ఐక్యరాజ్యసమితి సమావేశానికి భారత ప్రధానిగా పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం ఆయన వ్యక్తిత్వ మహత్వానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ ఆధ్వర్యంలో వాజ్ పేయి విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, కేంద్రమంత్రి శ్రీనివాస్ శర్మ,రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర బీజేపీ ప్రతినిధులు 10వతేదీ సాయంత్రమే ధర్మవరంకు చేరుకుంటారన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం 2087మందికి ఉచితంగా సైకిళ్లను మద్యప్రదేశ్ సీఎం చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు,పట్టణ, రూరల్ అధ్యక్షులు జింకాచంద్ర, గొట్లూరు చంద్ర,నాయకులు పోతుకుంట రాజు, చిన్నలింగమయ్య, బాస్కర్, రామ్మోహన్, వేణు,నబీరసూల్ పాల్గొన్నారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఓ ఏకాంబరేశ్వరయ్య

బెలుగుప్ప, డిసెంబర్ 8 ప్రభాతవార్త



సచివాలయం డిప్యూటీ ఎంపిడిఓకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జిఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపిడిఓగా సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారని అతనికి మండల పరిషత్ అధికారి లక్ష్మి నారాయణ, ఎంపిపి పెద్దన్న, జిల్లా కార్యదర్శిలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సచివాలయంకు సంబంధించిన పరిశీలించడానికి బెలుగుప్ప సచివాలయం-1, సచివాలయం-2, ఎరగుడి గ్రామలను సందర్శించి గ్రామాలలో ప్రజలకు రైతులకు, ప్రజలకు వచ్చిన వారందరి సమస్యలను పరిష్కరించాలని గ్రామ సచివాలయ అధికారులకు తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీవో గుర్రం నందకుమార్‌కు సన్మానం

- శుభాకాంక్షలు తెలిపిన స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



డిప్యూటీ ఎంపీడీవో గుర్రం నందకుమార్‌ను సన్మానం చేస్తున్న దృశ్యం

విడపనకల్లు మండలంలోని సచివాలయాలకు డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన గుర్రం నందకుమార్‌ను స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్లు సన్మానించారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన మండల కో ఆర్డినేటర్లు గుర్రం నందకుమార్‌కు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత ఉన్నతస్థాయికి చేరుకొని ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల కో ఆర్డినేటర్లు ఎం.జయప్రకాష్‌గౌడ్, వన్నూరప్ప, నందకుమార్, మేజర్ గ్రామ పంచాయతీ శానిటరీ మేస్త్రీ నాగరాజు, మండల పరిషత్ అటెండర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యుత్, విత్తన బిల్లుల ప్రతులు దగ్ధం చేసిన రైతు సంఘం

- ప్రైవేటు కార్పొరేట్‌లకు ప్రయోజనం చేకూర్చేందుకే బిల్లులని మండిపాటు

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త



విద్యుత్, విత్తన బిల్లు 2025 ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను హరిస్తూ ప్రైవేటు, కార్పొరేట్‌లకు ప్రయోజనం చేకూర్చడానికిగాను విద్యుత్, విత్తన బిల్లులు తీసుకొస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండిపడింది. సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ఇండియా కిసాన్ మోర్చా పిలుపుతో సోమవారం ఉరవకొండ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందుగల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహంవద్ద నూతన విద్యుత్, విత్తన బిల్లులు 2025 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి మాట్లాడుతూ నూతన విద్యుత్ బిల్లు ప్రకారం దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగంలోవున్న అన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రైవేటుపరం అవుతాయన్నారు. దీనివల్ల ఉచిత విద్యుత్ ఉండదని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన, పేదలు, బలహీనవర్గాలకు ఇచ్చే విద్యుత్ రాయితీలు ఉండవన్నారు. గృహ వినియోగదారులపై మరింత భారంపడి గ్రామీణ భారతాన్ని తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేస్తుందన్నారు. నూతన విత్తన బిల్లు పూర్తిగా ప్రైవేటు, కార్పొరేట్ విత్తన కంపెనీలకు ప్రయోజనం కల్పించడానికేనని స్వదేశీ, విదేశీ విత్తన కంపెనీల యొక్క లాభాలు, వాటి రక్షణ కొరకు మాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీ విత్తనాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఎలాంటి పరిహారం చెల్లించే బాధ్యత విత్తన కంపెనీలకు ఉండదని వాపోయారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు, రైతు సంఘం నాయకులు శీనప్ప, సురేష్, సూరి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మినీ అంగన్వాడి కార్యకర్తల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) డిసెంబర్ 8 ప్రభాతవార్త:



ఐసిడిఎస్ పిడి ప్రమీలారాణి

శ్రీ సత్యసాయి జిల్లాలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 370 మంది మినీ అంగన్వాడి కార్యకర్తలను పారదర్శకంగా మెయిన్ అంగన్వాడి కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని ఐసిడిఎస్ పిడి ప్రమీల రాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అప్‌గ్రేడేషన్ కార్యక్రమం పూర్తిగా కమిటీ ఆదేశాలు, అర్హత ప్రమాణాలు, నియమాల ప్రకారం నిష్పాక్షపాతంగా చేపట్టినట్లు అధికారికంగా తెలియజేశారు. అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో ఎలాంటి అనైతిక ప్రయోగాలు, డబ్బు లావాదేవీలు జరగవు. జిల్లా స్థాయిలో తీసుకున్న ప్రతి నిర్ణయం పారదర్శకతకు కట్టుబడి ఉంటుంది. ఏ మినీ అంగన్వాడి కార్యకర్త అయినా ఎవరైనా అధికారులకు డబ్బు ఇవ్వడానికి ప్రయత్నించినా, డబ్బులు ఇచ్చినా ఎటువంటి విచారణ అవసరం లేకుండానే సంబంధిత కార్యకర్తను వెంటనే పదవి నుండి తొలగిస్తాం అని ఆమె స్పష్టం చేశారు.అదేవిధంగా అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి అర్హత కలిగిన వారికి మాత్రమే ప్రమోషన్ లభించినదని, భవిష్యత్తులో కూడా శాఖ ద్వారా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై చర్యలు చేపట్టండి

వజ్రకరూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త

పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన మున్నూరు స్వామి సోమవారం ఎంపీడీవో శివాజీ రెడ్డికి ఫిర్యాదు చేశారు. మండలంలోని గడే హోతురు గ్రామ సచివాలయంలో 15 ఫైనాన్స్ నిధులను ఇష్ట రాజ్యాంగ ఖర్చు చేస్తున్నారని, తాగునీటి సౌకర్యం మురుగునీటి కాలువల శుభ్రత పారిశుద్ధం ,రోడ్ల నిర్వహణ వంటి వాటిపై కాకుండా గ్రామ శివారు ప్రాంతాలలో కొంతమందికే లబ్ధి చేకూరేలా నిధులు ఖర్చు చేస్తున్నారని ఆయన రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. విచారించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామని ఎంపీడీవో శివాజీ రెడ్డి తెలిపారు.

## డిప్యూటీ ఎంపీడీవోకు సన్మానం

వజ్రకరూరు డిసెంబర్ 8 ప్రభాతవార్త

గ్రామ వార్డు సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్ కు సోమవారం మండల కురువ కమిటీ సంఘం ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను గాడిలో పెట్టడానికి, ఇబ్బంది బాధ్యత తో ప్రజలకు సేవ చేయడానికి, వారిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా డిప్యూటీ ఎంపీడీవోలను నియమించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. సచివాలయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు తిమ్మప్ప, ఈశ్వరయ్య, సదానంద, గూళ్య పాల్యం నాగరాజు, చాబాల ఈశ్వరయ్య, కందయ్య,కమటం శ్రీనివాసుల, కమాటం భీమ లింగ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుకొండ పట్టణంలో మునుపెన్నడులేని విధంగా అభివృద్ధి పనులు

అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి సవితమ్మ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు.



అభివృద్ధి పనులను చూపుతున్న టిడిపి నాయకులు

పెనుకొండ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

పెనుకొండ పట్టణంలో మునుపెన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పెనుకొండ అభివృద్ధిపై మంత్రి సవిత ప్రత్యేక దృష్టి సారించారని పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. సోమవారం కోటలోపల సర్వశెట్టి ఫంక్షన్ హాల్ దగ్గర నుంచి జైన్ టెంపుల్ వరకు దెబ్బతిని గుంతలు పడిన రోడ్డును మంత్రి సవితమ్మ చొరవతో సిసి రోడ్డు వేయడం పూర్తి అయినందున ఈ సిసి రోడ్డును సోమవారం పెనుకొండ టిడిపి నాయకులు సందర్శించి స్థానిక ప్రజలతో మమేకం అయ్యారు. ఈ సందర్శన సందర్భంగా పెనుకొండ తెలుగుదేశంపార్టీ పెనుకొండ పట్టణ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ పట్టణంలో మునుపెన్నడూ లేని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్‌కు నూతన సిసి రోడ్డు ఏర్పాటు, పెనుగొండ నుండి కోనాపురం వెళ్లే రోడ్డుకు సిసి రోడ్డు డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, వై జంక్షన్ నుంచి మార్కెట్ యార్డు వరకు మెయిన్ రోడ్డులోని డివైడర్లలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు, బి.టీఆర్ కాలనీలో డ్రైనేజ్ నిర్మాణం,షేర్ ఖాన్ మసీదు వెనుక డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఉప్పర వాడ లోసిసి రోడ్డు, చెరువు రోడ్డులో డ్రైనేజీ నిర్మాణం,పాత పోస్ట్ ఆఫీస్ రోడ్డు ప్రక్కన కొత్త డ్రైనేజ్ నిర్మాణం,పట్టణంలో సోలార్ లైట్ల ఏర్పాటు, పనులుకు మంత్రి సవితమ్మ నిరంతర కృషి చేస్తూ పట్టణాభివృద్ధిపైన చూపుతున్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణ టిడిపి కన్వీనర్ శ్రీరాములు,రూరల్ మండల కన్వీనర్ ఈశ్వరప్రసాద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు రమణమ్మ,కౌన్సిలర్ గీతహను మంతు, టిడిపి నాయకులు బాబుల్ రెడ్డి, రామలింగ ,చెంద్రాయుడు, కురుబ నంజుండ, కృష్ణ మూర్తి, ద్వాక్రా రామాంజనేయులు, ప్రభంజన్ స్వామి,సూరి,షౌకత్,షమీ,సనావుల్లా,చంద్రకాంతమ్మ, లక్ష్మీదేవి,జనసేన శబరీష్, సోము ,అమాన్, వడ్డి చంద్ర, మల్లికార్జున, మంజునాథ్, సాయి రమేష్, లక్ష్మీనారాయణ, వడ్డి ఆంజినేయులు, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామస్తులు చట్ట పరిధిలోనే జీవించాలి..!

ధర్మవరం రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త

గ్రామస్తులందరూ చట్టపరిధిలోని జీవించాలని రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా సోమవారం గొట్లూరు గ్రామంలో ఎస్ ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ గొడవలకు దూరంగా ఉండాలని గ్రామస్తులు అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జీవించాలని మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తిస్తూ పేకాటకు మద్యానికి బానిస కాకూడదని గ్రామంలో దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు బిగించుకోవాలని ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ ఐ శ్రీనివాసులు గ్రామస్తులు తెలిపారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిచిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి డిసెంబర్ 8 ( ప్రభాతవార్త)



మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గానియామకానికి సహకరించినందుకు మర్యాద పూర్వకంగా మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలిపిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన వారిలో అడ్వకేట్ నాగిరెడ్డి వైసీపీ సత్యసాయిజిల్లా కార్యదర్శి జోల్లి రెడ్డి అశ్వర్థ, పాల్గొన్నారు.

## కారు ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

- రూ.కోటి 20 లక్షలతో వెళుతున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు - రూ.3 కోట్లతో నలుగురు వ్యక్తులు పరారు వారి కోసం పోలీసులు గాలింపు

పెనుకొండ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ రాఘవన్

రూ. కోటి 20 లక్షల తో వెళ్తున్న కారును పెనుగొండ పోలీసులు పట్టుకునీ కారును స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సోమవారం పెనుకొండ సీఐ విలేకరుల సమావేశంలో తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు పెనుకొండ పట్టణ సమీపంలోని 44 జాతీయ రహదారి పాత చెక్పోస్ట్ వద్ద గుజరాత్ రాష్ట్రం సూరత్ నుండి కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు వెళ్తున్న ఒక కారును నలుగురు వ్యక్తులు కార్లతో కొంతమంది వెంబడించి ఆ కారును కొంత మంది అడ్డుకున్నారు. ఇది గమనించిన ఒక వ్యక్తి పోలీసుల కు సమాచారం అందించారు.దీంతో సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని వారిని స్వాధీనం చేసుకోగా ఎం హెచ్ 01ఈ వి 4927కారులో వెనుకల ఉన్న కోటి 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. మిగతా మూడు కోట్ల నగదు తో నలుగురు వ్యక్తులు పరారయ్యారు అయినట్లు సమాచారం.సిఐ రాఘవన్ ప్రత్యేక బృందంగా ఏర్పడి నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన రూ.కోటి 20 లక్షలు నగదు హవాలానా లేక బ్లాక్ మనీ నా అని సిఐ రాఘవన్ ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. మిగతా వివరాలు పోలీసుల ధర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలోకి మురుగునీరు..!

-ప్రహరీ గోడ లేకపోవడంతో కంపు కొడుతున్న క్రీడామైదానం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలోకి చేరుతున్న మురుగునీటి దృశ్యం

ఉరవకొండ, డిసెంబరు 8 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని అనంతపురం-బళ్లారి 42వ నంబరు జాతీయ రహదారికి పక్కనగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానం కంపు కొడుతోంది. కళాశాల చుట్టూ ప్రహరీగోడ లేకపోవడంతో కళాశాల పక్కనేగల శివరామిరెడ్డి కాలనీలోని ముగురునీరు మొత్తం కళాశాల క్రీడా మైదానంలోకి చేరుతోంది. పర్యావసానంగా క్రీడాకారులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కళాశాల చుట్టూ ప్రహరీగోడ లేని కారణంగా ఇదివరకు దాదాపు 3 నుంచి 4 ఎకరాల వరకు క్రీడా మైదానం ఆక్రమణకు గురై పక్కా ఇళ్ల నిర్మాణాలు సైతం జరిగిపోయాయి. ఇప్పుడు మురుగునీరు సైతం దాదాపు ఎకరం క్రీడామైదానాన్ని ఆక్రమించుకుంది. మురుగునీటి నిల్వోవడం ద్వారా దోమల ఉద్ధృతి అధికం కావడంతోపాటు విషకీటకాలు తిరుగుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. ప్రభుత్వం కళాశాల చుట్టూ ప్రహరి గోడను నిర్మిస్తే విలువైన స్థలం అన్యాక్రాంతం కాకుండా ఉండటమే కాకుండా క్రీడల పరంగా విద్యార్థులు అభివృద్ధి చెందడానికి వీలుంటుదని స్పష్టమౌతోంది.

## కౌశల్‌లో ప్రథమ స్థానం పొందిన వారికి ప్రశంసా పత్రాలు పంపిణీ

- ప్రశంశా పత్రాలను పంపిణీ చేసిన డిఎస్ఓ తదితరులు




ప్రశంశా పత్రాలను పంపిణీ చేస్తున్న డిఎస్ఓ తదితరులు

అగళి, డిసెంబర్ 8 ప్రభాతవార్త

కౌశల్ 2025 జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అగళి విద్యార్థులకు జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన దీక్షత, సంజన విద్యార్థులకు జిల్లా విద్యాధికారి కృష్ణప్ప, డిప్యూటీ డిఇఓ జాన్‌రెడ్డప్ప, డిఎస్ఓ తనూజ్ చేతులు మీదుగా నగదు, మెమెంటో ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం పుట్టపర్తిలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌ఖాన్, టీచర్లు షబ్బీర్, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం పాలైన దేవాలయ అర్చకునికి ఆర్థిక చేయూత



అర్చకులకు ఆర్థిక సహాయం చేస్తున్న దృశ్యం

అమరాపురం డిసెంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లికుంట గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు రామకృష్ణ అనారోగ్యం పాలు కావడంతో పుల్లికుంట గ్రామానికి చెందిన పుల్లికుంట యూత్ అసోసియేషన్ తరపున 26,500 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అర్చకునికి పెరాలసిస్ సోకి అనారోగ్యం పాలు కావడంతో ఎలాంటి ఆర్థిక స్థోమత లేని కారణంగా యువకులు గ్రామ పెద్దలు అతనికి ఆర్థిక చేయూతనివ్వడానికి ముందుకు రావడం అభినందనీయం. ఎన్నో ఇండ్ల నుండి ఆంజనేయ స్వామి దేవాలయంలో అర్చకునిగా పనిచేస్తూ స్వామివారి సేవ చేస్తే ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని పుల్లికుంటయూత్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

